క్లుప్తంగా

విద్యార్థులకు నైపుణ్యాలు



హన్మకొండ అర్బన్: ఉత్తీర్ణత, ఉపాధే లక్ష్యంగా విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దేలా నైపుణ్యాలు నేర్పిస్తున్నట్లు పింగిళి కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి అన్నారు. నగరంలోని వడ్డెపల్లి పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్ (టాస్క్)లో నమోదు చేసుకున్న కళాశాల విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్‌పై టాస్క్ ట్రైనర్ బీ.ఆంథోని ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. టాస్క్ కోఆర్డినేటర్ కవిత, అసోసియేట్ ప్రొఫెసర్ మహమ్మద్ రఫీ, వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ



హన్మకొండ: హనుమకొండ బాలసముద్రంలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, రేవతి దంపతులు బుధవారం రాత్రి అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య పడిపూజ సాగింది.

ఎమ్మెల్సీ కవితను కలిసిన చీఫ్ విప్

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ కలిశారు. హైదరాబాద్‌లోని స్వగృహంలో కవితను బుధవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. బతుకమ్మ పండుగకు వరంగల్‌కు రావాలని ఆహ్వానించారు.

కాంగ్రెస్ మహిళా ప్రధాన కార్యదర్శిగా పుష్ప



కాశిబుగ్గ: వరంగల్ లేబర్‌కాలనీకి చెందిన గిరిగిరి పుష్పను కాంగ్రెస్ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు ఆమెకు బుధవారం నియామక పత్రం అందించి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి శుభాకాంక్షలు తెలిపారు.

గ్యాస్ రీఫిల్లింగ్ కేంద్రంపై దాడులు

హన్మకొండ అర్బన్: అక్రమంగా నిర్వహిస్తున్న గ్యాస్ రీఫిల్లింగ్ కేంద్రంపై అధికారులు బుధవారం దాడులు నిర్వహించి 20 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా సివిల్ సప్లయ్స్ అధికారి పీ.వసంతలక్ష్మి తెలిపారు. లష్కర్ బజార్‌లోని బీఈడీ కళాశాల ఎదురుగా ఉన్న జైమాత గ్యాస్ స్టౌవ్ సర్వీసింగ్ సెంటర్‌లో అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు తనిఖీ నిర్వహించి 5డొమెస్టిక్, 15చిన్న సిలెండర్లను స్వాధీనం చేసుకొని యజమాని కే.లక్ష్మణ్‌పై కేసు నమోదు చేసినట్లు వివరించారు. తనిఖీల్లో డిప్యూటీ తహసీల్దార్లు (సివిల్ సప్లయ్స్) రమేష్, కృష్ణ, సత్యనారాయణ, సిబ్బంది నవనీత్, ఐలయ్య, పాల్గొన్నారు.

రేషన్ డీలర్‌పై కేసు నమోదు

హన్మకొండ అర్బన్: నగరంలోని కాపువాడలోని రేషన్ షాప్ (2111054)ను డిప్యూటీ తహసీల్దార్ (సివిల్ సప్లై) జే.రమేష్, సివిల్ సప్లయ్ టాస్క్ ఫోర్స్ హైదరాబాద్ అధికారి ప్రభాకర్ బుధవారం తనిఖీ చేశారు. ఈమేరకు బియ్యం నిల్వలో 105.50 క్వింటాళ్లు తక్కువ వ్యత్యాసం ఉండడంతో ఆ షాప్ డీలర్ రాజుపై కేసు నమోదు చేశారు. ఈ షాప్‌కు సమీప రేషన్ షాప్ డీలర్ జనార్దన్‌ను ఇన్‌చార్జ్‌గా నియమించినట్లు అధికారులు తెలిపారు.

నేడు బీసీ సంఘం సమావేశం

హన్మకొండ: బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని ఈ నెల 24న నిర్వహించనున్నట్లు ఆ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ తెలిపారు. కాజీపేట ఫాతిమానగర్‌లోని వైష్ణవి గ్రాండ్‌లో గురువారం ఉదయం సమావేశం జరుగుతుందని ఆయన ఒక ప్రకటనలో వివరించారు.

నేడు విద్యుత్ వర్కర్ల ధర్నా

హన్మకొండ: హనుమకొండ నక్కలగుట్టలోని టీఎస్ ఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయం ఎదుట ఈనెల 24న విద్యుత్ అన్‌మ్యాన్ డిస్ట్రిబ్యూషన్ వర్కర్ల ధర్నా నిర్వహించనున్నట్లు తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ ఎన్పీడీసీఎల్ శాఖ గౌరవాధ్యక్షుడు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జీ.ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

29 నుంచి క్రీడా పోటీలు

హసన్‌పర్తి: ఈనెల 29, 30వ తేదీల్లో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ రాంకిషన్‌రాజు తెలిపారు. మండల క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో హసన్‌పర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో పోటీలు జరగనున్నట్లు చెప్పారు. అండర్ -14, అండర్ -17 (బాల బాలికలు) విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 29న ఉదయం 9గంటలకు బోనోఫైడ్, పుట్టిన తేదీ ధృవీకరణ పత్రాలతో జిల్లా పరిషత్ పాఠశాల హసన్‌పర్తిలో హాజరు కావాలని పేర్కొన్నారు.

వైభవంగా పోచమ్మ బోనాలు



శంభునిపేటలో బోనాలతో మహిళలు



వరంగల్ స్టేషన్ రోడ్డులోని పోచమ్మ దేవాలయంలో..



కరీమాబాద్: బోనం ఎత్తుకున్న మేయర్ సుధారాణి

ఖిలా వరంగల్: శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని వరంగల్ శంభునిపేటలోని పోచమ్మ దేవాలయంలో శాలివాహన (కుమ్మరి) ఆధ్వర్యంలో పోచమ్మతల్లికి బుధవారం సాయంత్రం తొలిబోనాన్ని వైభవంగా సమర్పించారు. ఇక్కడి ప్రజలు బోనాల చేసే ముందు శాలివాహనలు (కుమ్మరి) బోనాలు సమర్పించే సంప్రదాయం తరతరాలుగా వస్తోంది. అందులో భాగంగా ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి అమ్మవారికి కల్లు ఆరబోసి పొటేళ్లు, మేకలు, కోళ్లను బలిచ్చారు. కార్యక్రమంలో పూజారి కందికొండ మోహన్, కుమ్మరి పెద్దలు కందికొండ మల్లయ్య, చక్రపాణి, జనార్దన్, మోహన్, మురళీకృష్ణ, సముద్రాల రాజు, ప్రకాశ్, ముఖేష్ పాల్గొన్నారు.

తొలి బోనమెత్తిన ఓరుగంటి వంశీయులు

వరంగల్ చౌరస్తా: శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని వరంగల్ స్టేషన్ రోడ్డులోని ఆలయంలోని పోచమ్మ కోసం ఓరుగంటి వంశీయులు బుధవారం తొలి బోనమెత్తారు. తరతరాలుగా ఓరుగంటి వంశీయులు బోనాలు ఎత్తుకొని కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి సమర్పిస్తున్నారు. ఈ సందర్భంగా వారికి స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఓరుగంటి వంశీయులు రవికుమార్, ఎల్లయ్య, శంకరయ్య, రామారావు, మల్లికార్జున్, రాజయ్య, రాజు, ఉపేందర్, మల్లేశం, పూజారులు పాల్గొన్నారు.

కరీమాబాద్‌లో బోనాలు

కరీమాబాద్: గ్రేటర్ వరంగల్ పరిధిలోని 40వ డివిజన్ కరీమాబాద్ కాశికుంటలో పోచమ్మకు బుధవారం బోనాలు సమర్పించారు. ప్రతీ ఏటా శ్రావణమాసంలో శాలివాహనుల (కుమ్మరుల) తొలి బోనం సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా నిర్వహించిన వేడుకల్లో మేయర్ గుండు సుధారాణి పాల్గొని బోనం ఎత్తుకున్నారు. కార్యక్రమంలో ఆవునూరి రామ్మూర్తి, భిక్షపతి, నాగరాజు, రామన్న, ఆనందం, సంతోష్, కుమారస్వామి, రాజేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కార్యాలయ ముట్టడికి యత్నం



కాశిబుగ్గ: ధర్నా చేస్తున్న నాయకులు

కాశిబుగ్గ / ఖిలా వరంగల్: రాష్ట్ర ప్రభుత్వం హామీలను అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ వరంగల్ తూర్పు బీజేపీ నాయకులు ఓసిటీలోని తూర్పు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి బుధవారం యత్నించారు. దాంతో వారిని పోలీసులు అడ్డుకోవడంతో గేటు ముందు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కుసుమ సతీష్, గంట రవి, బాకం హరిశంకర్, బైరి శ్యామ్‌సుందర్, మహేష్, మార్టిన్ లూథెర్, వెంకటేష్, సతీష్, శ్రీనివాస్, వెంకట్, రాజేందర్, రాజు, ప్రవీణ్, చరణ్, అరుణ్, రాకేష్, ప్రభాకర్, అజయ్, ఓంప్రకాష్ కోలారియా, సతీష్ కట్టర్ పాల్గొన్నారు.

కొండేటి శ్రీధర్‌కు రాకేష్ రెడ్డి పరామర్శ

హన్మకొండ: బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్‌ను ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి పరామర్శించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి సందర్భంగా పోలీసులు అడ్డుకోవడంతో జరిగిన తోపులాటలో కొండేటి శ్రీధర్ గాయపడ్డారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీధర్‌ను రాకేష్ రెడ్డి పరామర్శించారు.

కార్యకర్తలను అడ్డుకోవడం సరికాదు

హసన్‌పర్తి: వర్ధన్నపేట కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ముట్టడికి వెళ్లిన బీజేపీ కార్యకర్తలను పోలీసులు అడ్డుకోవడం సరికాదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గురుమూర్తి శివకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎమ్మెస్సీ కెమిస్ట్రీ ప్రవేశ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ



సనాసుల్తానా



అఖిల్

విద్యారణ్యపురి: రాష్ట్రంలోని పలు యూనివర్సిటీల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన కామన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎంట్రెన్స్ టెస్ట్ (సీపీ గెట్) ఫలితాలను ఈనెల 22న విడుదల చేశారు. కాగా, ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన సీపీ గెట్‌లో కేడీసీ కెమిస్ట్రీ విభాగం ఆన్‌లైన్‌లో ఇచ్చిన శిక్షణతో పలువురు విద్యార్థులు ఎమ్మెస్సీ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించి ప్రతిభ చాటారని కేడీసీ విభాగం అధిపతి డాక్టర్ రమేష్ బుధవారం తెలిపారు. శిక్షణ పొందిన వారిలో కెమిస్ట్రీ ఎంట్రెన్స్ టెస్టులో రాష్ట్రస్థాయిలో హైదరాబాద్‌కు చెందిన సనా సుల్తానా ప్రథమ ర్యాంకు, ఖమ్మానికి చెందిన పీ.అఖిల్ 8వ ర్యాంకు, యాదాద్రికి చెందిన డీ.శిరీష 17వ రాంక్, హనుమకొండకు చెందిన కే.రవికుమార్ 19వ ర్యాంకు సాధించారని వివరించారు. కళాశాల కెమిస్ట్రీ అధ్యాపకులు సత్యనారాయణ, అలిశాల అశోక్, సుజాత, రావుల మొగిలి, జగదీష్‌బాబు, కవితతో పాటు వివిధ ప్రభుత్వ కళాశాలల అధ్యాపకులు కూడా ఆన్‌లైన్‌లో శిక్షణ ఇచ్చారని తెలిపారు. కాగా, ప్రతిభ కనబరిచిన విద్యార్థులు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

కేయూలో పరీక్షల ఫీజులు తగ్గించాలి



వీసీకి వినతిపత్రం అందజేస్తున్న బాధ్యులు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో వివిధ పరీక్షల ఫీజులు పెంచారని, వాటిని వెంటనే తగ్గించాలని ఏఐఎస్‌ఎఫ్ నాయకులు కోరారు. ఈమేరకు వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేష్‌ను బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. రెగ్యులర్, బ్యాక్‌లాగ్ సబ్జెక్టులపై పెంచిన ఫీజులను తగ్గించాలని సూచించారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ యూనివర్సిటీల్లో పరీక్షల ఫీజుల పెంపుతో విద్యార్థులపై ఆర్థిక భారం పడుతోందని వాపోయారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ హనుమకొండ జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్, సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ, వరంగల్ జిల్లా అధ్యక్షుడు శరత్, హసన్‌పర్తి మండల అధ్యక్షుడు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ మీట్‌లో కేవీ విద్యార్థుల సత్తా



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ మృదుల

కాజీపేట అర్బన్: ఇటీవల నిర్వహించిన కేవీ హైదరాబాద్ రీజినల్ స్పోర్ట్స్ మీట్‌లో కాజీపేట మండలం కడిపికొండ గ్రామంలోని కేంద్రీయ విద్యాలయ వరంగల్ విద్యార్థులు పాల్గొని సత్తా చాటారు. ఈమేరకు ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, పీఈటీ కొర్ర శ్రీనివాస్‌ను పాఠశాలలో కేవీ పాఠశాల ప్రిన్సిపాల్ మృదుల బుధవారం అభినందించారు.

జ్ఞాన జ్యోతులు వెలిగించడమే లక్ష్యం

విద్యారణ్యపురి: జ్ఞాన జ్యోతులు వెలిగించడమే లక్ష్యంగా స్వేరో పనిచేస్తోందని స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజేంద్రప్రసాద్ అన్నారు. స్వేరో అనే పదం ప్రపంచ వ్యాపితంగా గుర్తింపు పొందిన క్రమంలో హనుమకొండలో స్వేరోల సమక్షంలో లిటిల్ స్వేరోలు ప్రజ్ఞాన్ సాహు, రేగినాతో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నట్లు తెలిపారు. అణగారిన వర్గాల్లో, పీడనకు గురవుతున్న జాతుల్లో జ్ఞాన జ్యోతులు వెలిగించటమే కోసం జ్ఞాన సమాజాన్ని తయారు చేసేందుకు గురుకులాల విద్యార్థులను తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల మాజీ కార్యదర్శి, స్వేరోస్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఆర్ ఎస్.ప్రవీణ్‌కుమార్ ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. రవికుమార్, కార్తీక్, శ్యామ్, చక్రి, శ్రీనివాస్, లెనిన్, సాజన్, ఇందరాజ్ కుమార్, మారపెల్లి మనోజ్, సాయికుమార్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

టికెట్ల కేటాయింపులో లోపించిన సామాజిక న్యాయం



హన్మకొండ: తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగనున్న ఎన్నికలకు బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించిన బీఆర్‌ఎస్ అభ్యర్థుల జాబితాలో సామాజిక న్యాయం లోపించిందని బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు విమర్శించారు. హనుమకొండ సుబేదారిలో బుధవారం జరిగిన బీసీ జేఏసీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రకటించిన 115 మంది పోటీ చేసే అభ్యర్థుల జాబితాలో 52 శాతం ఉన్న బీసీలకు కేవలం 22 నియోజకవర్గాల్లో మాత్రమే అవకాశం కల్పించారని, 130 బీసీ కులాలకు ఉంటే కేవలం మూడు కులాలకు మాత్రమే ప్రాతినిధ్యం దక్కిందని అన్నారు. మొత్తం ఓటర్లలో సగభాగం ఉన్న మహిళల్లో కేవలం ఏడుగురికి మాత్రమే పోటీ చేసే అవకాశం కల్పించారని చెప్పారు. దాంతో టికెట్ల కేటాయింపులో అటు బీసీలకు ఇటు మహిళలకు అన్యాయం జరిగిందని వాపోయారు. వివక్ష చూపుతున్న అధికార బీఆర్‌ఎస్ పార్టీకి బీసీలు ఎందుకు ఓట్లు వేయాలని ప్రశ్నించారు. ఈ సమావేశంలో బీసీ జేఏసీ నాయకులు రమేష్, విజయకుమార్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు ఎన్నికల్లో 55శాతం సీట్లు కేటాయించాలి


కాజీపేట: రాష్ట్రంలో జరగబోయే సాధారణ ఎన్నికల్లో బీసీలకు 55శాతం సీట్లను కేటాయించాలని తెలంగాణ వెనుకబడిన తరగతుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షుడు పొన్నం వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. కాజీపేట మండల కేంద్రంలో బుధవారం జరిగిన బీసీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ కులాలను రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగానే వాడుకోవడం బాధాకరమని వాపోయారు. బీసీ సంఘాల నాయకులు ఆయా రాజకీయ పార్టీలు వేసే తిలోదకాలకు ఆశ పడకుండా ఒకతాటిపైకి వచ్చి సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి తొగరు రాజేంద్ర ప్రసాద్, బీసీ ఐక్య సంఘర్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి మూడారి రమేష్, పొగాకు నరేష్, అంపటి సునీల్, మట్టెపల్లి రాజ్ కుమార్ పాల్గొన్నారు.

గురుధామంలో చండీహోమం



వరంగల్: గురుధామంలో సప్తచండీ, నవపారాయణ చండీహోమం నిర్వహించినట్లు శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ త్రిపురనేని గోపిచంద్ తెలిపారు. చంద్రయాన్ -3 విజయవంతం కావాలని ములుగురోడ్డు సమీపంలోని సప్త గురుధామంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగరాజశర్మ బృందం వేద మంత్రాలతో హోమం నిర్వహించగా ట్రస్టీలు సాయినారాయణ, రామయ్య, గందె ఉమాశంకర్, సదాశివుడు, చక్రపాణి, రాం రెడ్డి, ప్రసాద్, బీవీ.నర్సింహారావు, డాక్టర్లు విమల, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థిగా సురేఖ దరఖాస్తు



వరంగల్: వరంగల్ తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు మాజీ ఎమ్మెల్యే కొండా సురేఖ బుధవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. అమె వెంట కూతురు సుస్మిత పటేల్ ఉన్నారు.

వర్ధన్నపేట బరిలో కొట్టె భాస్కర్

కాజీపేట అర్బన్: రాబోవు ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ కొట్టె భాస్కర్ పోటీ చేయనున్నారు. ఈమేరకు హైదరాబాద్ గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల స్టీరింగ్ కమిటీ సభ్యుడు మహేష్ కుమార్‌గౌడ్‌ను బుధవారం కలిసి వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి ఎన్నికల్లో నిలిచేందుకు అవకాశం కల్పించాలని దరఖాస్తు చేసుకున్నట్లు భాస్కర్ తెలిపారు.

అయ్యప్పస్వామికి గోక్షీరాభిషేకం



కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దేవాలయం ఆవరణలోని హరిహర పుత్రుడు అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహానికి బుధవారం గోక్షీరాభిషేకం నిర్వహించారు. దేవాలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు ఐనవోలు రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఆలయ గురుస్వాములు మహాఅర్చన జరిపించారు. గురుస్వామి ఐనవోలు సాయికృష్ణశర్మ ప్రత్యేక అలంకరణ పూజలు చేశారు. సహస్రనామ పారాయణం, గణపతి సహస్రనామ పారాయణం, సుబ్రహ్మణ్య అష్టోత్తరం, హారతి, మంత్ర పుష్పం కనులపండువగా జరిపించారు.

కార్పొరేటర్ కార్యాలయం ప్రారంభం

రామన్నపేట: కార్పొరేటర్ కార్యాలయాన్ని నగరంలోని 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమార్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో 13వ డివిజన్ కార్పొరేటర్ సురేష్‌జోషి, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ జన్ను నరేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎల్లా స్వామి పాల్గొన్నారు.

రూ.4 వేల కోట్లతో ప్రగతి సాధిస్తాం

ఖిలా వరంగల్: వరంగల్ తూర్పు నియోజవర్గంలో సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో రూ.4 వేల కోట్ల వ్యయంతో అద్భుత ప్రగతి సాధిస్తామని ఎమ్మెల్యే నరేందర్ నరేందర్ అన్నారు. ఈమేరకు వరంగల్ 39వ డివిజన్ విద్యానగర్ కాలనీలో రూ.2.62 కోట్ల ఖర్చుతో చేపట్టిన అంతర్గత రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ సిద్దం రాజుతో కలిసి ఎమ్మెల్యే బుధవారం శంకుస్థాపన చేశారు.

ఎమ్మెల్యే నరేందర్‌కు శుభాకాంక్షలు

ఖిలా వరంగల్: వరంగల్ తూర్పు నియోజవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను రెండోసారి ప్రకటించిన సందర్భంగా పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి



హసన్‌పర్తి: ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేష్

హసన్‌పర్తి: గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించినట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. ఈమేరకు హసన్‌పర్తి మండలం పెంబర్తి, గంటూరుపల్లి గ్రామాల అభివృద్ధికి నియోజకవర్గ అభివృద్ధి కింద విడుదలైన రూ.5.65 కోట్లను హనుమకొండ ప్రశాంత్‌నగర్‌లో తన స్వగృహంలో బుధవారం ఆయా గ్రామాల సర్పంచ్‌లకు ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే అందించారు.

ఎమ్మెల్యే అరూరి రమేష్‌కు అభినందన

న్యూశాయంపేట: వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి మూడోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన ఎమ్మెల్యే రమేష్‌ను మైనార్టీ నేత మహ్మద్ షకీల్ అహ్మద్ ఆధ్వర్యంలో నాయకులు అభినందించారు.
వరంగల్: 14వ డివిజన్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.
మడికొండ: డివిజన్‌లోని సమస్యలు పరిష్కరించాలని 64వ డివిజన్ కార్పొరేటర్ ఆవాల రాధికరెడ్డి కోరారు. ఈమేరకు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను బుధవారం కలిసి విజ్ఞప్తి చేశారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

హసన్‌పర్తి: బీజేపీ యూత్ అధ్యక్షుడు గోనెల శ్రీకాంత్‌తో పాటు పలువురు బీజేపీ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో బుధవారం చేరారు. ఈ సందర్భంగా వారిని పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు.

జడ్సన్ సవాల్‌కు సిద్ధం



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

హసన్‌పర్తి: భీమారం చెరువు కబ్జాపై చర్చకు తాము సిద్ధమని, టీపీసీసీ నాయకుడు బక్క జడ్సన్ విసిరిన సవాల్‌ను బీఆర్‌ఎస్ నాయకులు స్వీకరించారు. ఈనెల 26న భీమారం బొడ్రాయి వద్ద చర్చకు రావాలని ప్రతి సవాల్ విసిరారు. కబ్జాకు గురైన నాలాలను బీఆర్‌ఎస్ నాయకులు, స్థానికులు, పట్టాదారులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు అటికం రవీందర్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే అరూరి రమేష్‌పై జడ్సన్ చేసిన నిరాధారణ ఆరోపణలను ఖండించారు. కాంగ్రెస్ హయాంలోనే కబ్జా జరిగినట్లు ఆధారాలతో సహా తాము నిరూపిస్తామన్నారు. ఎఫ్‌సీఐ బోర్డు రాష్ట్ర కమిటీ సభ్యుడు బూర సురేందర్‌గౌడ్, బీజేపీ నాయకుడు నాతి రమేష్.. నాలాను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. అప్పటి ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ హయాంలోనే క్రయ విక్రయాలు జరిగాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎర్రగట్టు దేవస్థాన కమిటీ చైర్మన్ చింత లక్ష్మణ్, బీఆర్‌ఎస్ నాయకులు సుధాకర్, గాజుల గోవర్ధన్, టీఆర్‌కే రెడ్డి, సాయికుమార్, నాయకపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పోడు సాగుదారులకు పట్టాలు ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న భాస్కర్

వరంగల్: గత 40ఏళ్లుగా అటవీ భూములు సాగు చేసుకుంటున్న ఆదివాసీలందరికీ పట్టాలు ఇవ్వాలని అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు బీ.భాస్కర్ డిమాండ్ చేశారు. వరంగల్ ఎల్బీనగర్‌లోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు మామిడాల భిక్షపతి అధ్యక్షతన ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గం పలు తీర్మానాలు చేసిందని వివరించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులందరికీ పట్టాలిస్తానని ప్రకటించి దరఖాస్తు చేసుకున్న వారిలో సగం మందికి మాత్రమే ఇచ్చిందని వాపోయారు. పోడు భూములు రక్షించుకొనుటకు ఆదివాసులు చేసిన పోరాటంలో రాష్ట్ర ప్రభుత్వం అనేకమందిపై అక్రమ కేసులు బనాయించిందని, వాటిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు ఐలయ్య, సత్యనారాయణ, మొగిలి, ప్రతాపరెడ్డి, రాచర్ల బాలరాజుతో పాటు వివిధ జిల్లాల్లోని రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చంద్రయాన్ -3 విజయవంతంతో సంబురాలు



స్వీట్లు పంచుతున్న రాకేష్ రెడ్డి, నాయకులు

సాక్షి నెట్‌వర్క్: చంద్రయాన్ -3 విజయవంతంతో హనుమకొండలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సంబరాలు జరుపుకున్నారు. వరంగల్ అండర్ బ్రిడ్జి వద్ద, ఫోర్ట్‌రోడ్డు విద్యానగర్‌లో కేక్ కట్ చేశారు. వరంగల్ చౌరస్తాలో బీజేపీ నాయకులు బాణసంచా పేల్చారు. ఎల్‌బీనగర్‌లోని చైతన్య పాఠశాలలో విద్యార్థులు చంద్రయాన్-3ని వీక్షించారు.



కేక్ కట్ చేస్తున్న విద్యానగర్‌కాలనీ ప్రతినిధులు



సంబరాల్లో బరేలి కంటోన్మెంట్ ఎమ్మెల్యే సంజీవ్